విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 28 సెప్టెంబరు 2025 8 పేజీలు

పర్యాటకాభివృద్ధిలో
భాగస్వామ్య సంస్థలకు సహకారం

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే సంస్థలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పర్యాటక శాఖ అధికారులు, హౌస్ బోట్స్,క్రుయిజ్ అభివృద్ధి,హౌస్ బోట్స్ బిల్డర్లు,ఆపరేటర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే సంస్థలకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.కృష్ణా నది తీరం ప్రకృతి సౌందర్యం,సముద్రతీరం,కృష్ణానది బ్యాక్ వాటర్,మడ అడవులు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయని ఆయన తెలిపారు. సూర్యలంక నుండి నిజాంపట్నం వరకు ఈ ప్రాంతం క్రుయిజ్,హౌస్ బోట్స్ కార్యకలాపాలకు అనువుగా ఉంటాయని తెలిపారు. ఈ మేరకు ప్రతిపాదన అందజేస్తే తగిన సహకారం అందిస్తామన్నారు.జిల్లాలో పర్యాటక అభివృద్ధికి మరింత ఉత్సాహం సంతరించుకుంటుందని, అంతర్జాతీయ స్థాయిలో సందర్శకులను ఆకర్షించేలా సూర్య లంక బీచ్‌కి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో బి.అశ్విని బాలు,మార్కెటింగ్ అసోసియేట్ డైరెక్టర్,(హమూర్ మెరైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్),ముంబై దినేష్ కుమార్,డైరెక్టర్,(హమూర్ మెరైన్ సొల్యూషన్స్ ప్రైవేట్లిమిటెడ్),ముంబై.ముత్తు కృష్ణ,రీజనల్ హెడ్,(తమర లైసెన్స్ అనుభవం),బెంగళూరు టామీ జోసెఫ్,ది బోట్ క్లబ్,(ఎర్టిస్ రివర్,కంట్రీ టూర్స్),అల్లెప్పి డాక్టర్ సుధాకరన్ జీవన్,(సముద్ర ఫిష్ యాడ్ ప్రవేట్ లిమిటెడ్),ఆరూర్,కేరళ చిరియాన్ జెకర్యా,(సరస్సులు,లగూమ్స్ హౌస్ బోట్),అల్లెప్పి,కేరళ జోబిన్ జోసెఫ్, భాగ`స్వామి,(స్పైస్ రూట్స్-లగ్జరీ క్రుయిసెస్),అల్లెప్పి అలెక్స్ జార్జ్, భాగస్వామి,(ఎవర్ గ్రీన్ హౌస్ బోట్),పల్ల తురుతి,అల్లెప్పి వి.రమేష్ సీ.ఇ.ఓ.(మైకా గ్రూప్/గ్రాండియర్ మెరైన్ ఇంటర్నేషనల్) హైదరాబాద్,రాష్ట్ర పర్యాటక శాఖ జీఎం నాంచారయ్య, రాష్ట్రాలకు చెందిన హౌస్ మిగతా 2 లో ...

గోల్డెన్ సాండ్ రిసార్ట్ ప్రారంభం



విశాలాంధ్ర - బాపట్ల : విజయవాడ,తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర పర్యాటక,వైద్య ఆరోగ్య శాఖల మంత్రులు కందుల దుర్గేష్,సత్య కుమార్ యాదవ్,ఏపీ టీడీసీ చైర్మన్ బాలాజీ,బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌లతో కలసి బాపట్లలోని గోల్డెన్ సాండ్ రిసార్ట్‌ను శనివారం రాత్రి వర్చువల్‌గా ప్రారంభించారు.బాపట్ల జిల్లా,బాపట్ల మండలం పాండురంగ పురం గ్రామ సమీపంలోని బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్‌లో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ,డిఆర్ఓ,జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడు,ఆర్డీఓ పి.గ్లోరియా,తహశీల్దార్ సలీమా తదితురులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

8లో

పర్యాటక కేంద్రంగా
కంభం చెరువు

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర - కంభం : చుట్టూ కొండలు మధ్యలో నీరు ఆహ్లాదకర వాతావరణం, చల్లటి స్వచ్ఛమైన గాలి.. సేద తీర్చుకునేందుకు..500 ఏండ్ల చరిత్ర కలిగిన రావి చెట్టు, కంభం చెరువుకు వెళ్లే దారి పొడవునా అరటి తోటలు పక్షుల కుహూ.. కుహూ...కుహూ రాగాలు కంభం చెరువుకు ప్రత్యేకతలు. కన్నెపిల్ల చీర కట్టినట్లుగా కనిపించే తోటల అందాలు.. కోనసీమను తలదన్నేలా ఉంటుంది. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఈ ఏడాది కంభం చెరువుకు సందర్శించి బోట్ ఏర్పాటు చేసేందుకు చెరువులో బోట్‌లో తిరిగి పరిశీలించారు. మిగతా 4 లో ...

పేకాట జోరు... జనం బేజారు

- రహస్య భవనాల్లో పేకాట శిబిరాలు
- వస్తువులను సైతం తాకట్టు పెట్టుకుంటున్న వైనం
- జూదరులకు కలిసి వచ్చిన నగదు రహిత లావాదేవీలు
- రూ.లక్షల్లో చేతులు మారుతున్న వైనం

విశాలాంధ్ర-పిసీపల్లి, పొన్నలూరు : పీసీపల్లి పొన్నలూరు మండల కేంద్రాలలో పేకాట జోరుగా సాగుతోంది. పలు చోట్ల రహస్యంగా శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. జూదరులు శిబిరాలకు చేరుకొని ముమ్మరంగా పేకాట ఆడేస్తున్నారు. వారి కోసం నిర్వాహకులు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. జీవితాలను చిద్రం చేస్తూ బతుకులను అంధకారంలో పడేసే పేకాట రూపు మారింది. మండల కేంద్రంలోని తోటల్లో రహస్య భవనాల్లో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కూడా ఇక్కడకు వచ్చి పేకాట ఆడుతున్నట్లు సమాచారం. పోలీసుల దృష్టిలో పడకుండా కొన్నిరోజులు కొన్ని ప్రాంతాలలో మరికొన్ని రోజులు మరి కొన్ని చోట్లా పేకాట సాగిస్తున్నారు. కొంతమంది దీని నిర్వహణ బాధ్యత తీసుకొని అన్నీ ఏర్పాట్లు చేయడంతో ఇతర ప్రాంతాల వారు పీసీపల్లి పొన్నలూరు మండలాలలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరాల వద్దకు పేకాట ఆడేందుకు వస్తున్నట్లు సమాచారం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాము చూసుకుంటామని నిర్వాహకులు జూదరులకు భరోసా ఇస్తూ దండిగా వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. కాగా పేకాట వలన అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి ఇబ్బంది పడుతున్నారు. పేకాట నిర్వాహకులు మాత్రం దర్జాగా జేబులు నింపుకుంటున్నారు.

విలువైన వస్తువులు తాకట్టు పెట్టించుకొని :

జూదరుల నుంచి బైకులు సెల్ ఫోన్‌లు విలువైన బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టుకొని కొంతమంది వడ్డీలకు డబ్బులు ఇచ్చి లబ్ధిపొందుతున్నారు. ఆయా ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న విషయం కొందరు వడ్డీ వ్యాపారులు ముందుగా తెలుసుకుంటున్నారు. ద్విచక్ర వాహనాలపై నేరుగా అక్కడికే వెళుతున్నారు. పేకాట ఆడుతున్న సమయంలో డబ్బులు పోగుట్టుకున్న వారికి అధిక వడ్డీలకు వస్తువులను తాకట్టు పెట్టుకొని అప్పులు ఇస్తున్నారు. ఆట ఆడే చోటే అప్పుగా నగదు కూడా దొరుకుతుండడంతో జూదరులు మరింత నష్టపోతున్నారు. వడ్డీ వ్యాపారులు రోజువారీ వడ్డీ వారం వారం వడ్డీ చొప్పున వారి నుంచి చక్రవడ్డీలు వసూలు చేస్తున్నారు. గెలిచిన వారు ఆనందంతో ఇంటికి వెళ్తుండగా డబ్బులు పోగొట్టుకున్న వారు అప్పులు తీర్చేందుకు ఉన్న ఆస్తులు అమ్ముకుంటున్నారు. గత కొంత కాలంగా అనునిత్యం కొనసాగుతున్నా పోలీసులు ఇటీవల కాలంలో పేకాట శిబిరాలపై దృష్టి సారించకపోవటంతో జోరుగా పేకాట ఆడుతున్నారు. ఇంత బహి రంగంగా నడుస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో మిగతా 2 లో ...

విశాలాంధ్ర epaper.visalaandhra.com ఆదివారం 28 | సెప్టెంబరు | 2025

పర్యాటకాభివృద్ధిలో
భాగస్వామ్య సంస్థలకు సహకారం
మొదటి పేజీ తరువాయి

బోట్స్ బిల్డర్లు,ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వివిధ రకాల పనులను సకాలంలో పూర్తి చేయాలి

జలవనరుల శాఖ ద్వారా జిల్లాలో చేపట్టుతున్న వివిధ రకాల పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.గుంటూరు సర్కిల్ పరిధిలోని జలవనుల శాఖ ద్వారా జిల్లాలో చేపట్టుతున్న వివిధ రకాల పనులకు సంబంధించి శనివారం జిల్లా కలెక్టరేట్‌లోనే మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జలవనరుల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు సర్కిల్ పరిధిలోని బాపట్ల జిల్లాలో జలవనరుల శాఖ ద్వారా చేపట్టుతున్న వివిధ రకాల పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.జిల్లాలో ఎక్కడ ఎక్కడ అర్జింటు పనులు చేపట్టవలసివుందో వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు.జిల్లాలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.వ్యవసాయ,భూగర్భ జలాలు,పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకొని జలవనుల శాఖ పనిచేయాలన్నారు.పచ్చదనం (గ్రీన్) ఆంధ్రప్రదేశ్ చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమన్నారు.కెనాల్ ప్రాంతాలలో మొక్కలు నాటాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.జిల్లాలో 716 వివిధ రకాల పనులు చేపట్టడం జరుగుతుందని అందులో 148 పనులు పూర్తి చేయడం జరిగిందని,మిగిలిన 568 పనులు వివిధ దశలలో పనులు జరుగుతున్నాయని జిల్లా వాటర్ రిసోర్సెస్ అధికారి అబా అబుతలీమ్ కలెక్టర్‌కు వివరించారు.ఈ సమావేశంలో ఈఈలు మురళీకృష్ణ,సుధాకర్,ప్రేమ కుమార్,సతీష్,శివరామ్ ప్రసాద్,డిఈలు మల్లి ఖార్జునరావు,జాకీర్,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ,సేవింగ్స్‌పై అవగాహన కల్పించాలి

సూపర్ జీఎస్టీ ,సూపర్ సేవింగ్స్‌పై జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.జిఎస్టీ,కమీషనర్ మురళి కృష్ణతో కలసి శనివారం జిల్లా కలెక్టరేట్‌లో సూపర్ జిఎస్టీ,సూపర్ సేవింగ్స్ హెల్ప్ డెస్క్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ జిఎస్టీ తగ్గింపు,సూపర్ సేవింగ్స్‌పై జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.వాహనాలు,ఎలక్ట్రానిక్,మందులు,వస్త్రాలు,నిత్యవస వస్తువులపై జిఎస్టీ తగ్గింపు ఉందన్న వివిధ అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన చేయాలన్నారు.అంతకు ముందు మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు,జిఎస్టీ కమిషనర్ మురళి కృష్ణ,డ్వామా పి డి,విజయలక్ష్మి కలెక్టరేట్ ఏఓ మల్లి ఖార్జునరావులతో కలసి సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ముద్రించిన కరపత్రాలను ఎస్పీ,జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

ఆంజనేయులు మృతి బీసీలకు తీరని లోటు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు, రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు ఆంజనేయులు అకాల మరణం బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. శనివారం స్థానిక చుట్టుగుంటలోని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో కుమ్మర క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో తన్నీరు ఆంజనేయులు సంస్మరణ సభ నిర్వహించారు. సభకు క్రాంతికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సభలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు, సంఘం రాష్ట్ర నాయకులు కన్నా మాస్టారు, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ముప్పాన వెంకటేశ్వర్లు, పారేపల్లి మహేష్, కోలా అశోక్, రామకృష్ణ, ఉప్పుటూరు పేరయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో బీసీ కులంలో జన్మించి కష్టాన్ని నమ్ముకుని అంచలంచెలుగా ఎదిగిన గొప్ప వ్యక్తి ఆంజనేయులు అని కొనియాడారు. తనకు భగవంతుడు అన్ని సమకూర్చినప్పటికీ తన వడ్డెర కులంతో పాటు బీసీ వర్గాల ఆర్థిక సామాజిక రాజకీయ హక్కుల పోరాటంలో తన వంతు పాత్ర పోషించిన వ్యక్తి ఆంజనేయులను అని, ఆయన మరణాన్ని బీసీ సంఘాలు జీర్ణించుకోలేక పోతున్నాయి అన్నారు. . ఆంజనేయులు ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే ఆయన కుటుంబానికి అన్ని విధాల ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం నాయకులతో పాటు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పేకాట జోరు... జనం బేజారు

వాళ్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పేకాట జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే కుటంబాలు అప్పుల ఊబిలోకి చిక్కుకొని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రావొచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అంతా నగదు రహితమే :-

నగదు రహిత జూదం విచ్చలవిడిగా సాగుతున్నది. పలువురు రాజకీయ నాయకులు, వైద్యులు, అధికారులు, టీచర్లు ఈ జూదం ఆడుతున్నట్టు తెలుస్తున్నది. అయితే ఈ ఆటను నిర్వహించే వారందరూ పెద్ద ధనవంతులేననే ఆరోపణలున్నాయి. కాగా గతంలో మండల స్థాయిలో కీలక బాధ్యతలు పోషించిన ఓ వ్యక్తి పెద్ద పేకాట శిబిరం నిర్వహించేవాడన్న విషయం బహిరంగ రహస్యమే. జూదం నిర్వహకులంతా కరెంట్ బ్యాంక్ అకౌంట్లను కలిగి ఉన్నవారే. కొందరు ఈ అకౌంట్ల ఆధారంగా స్వైప్‌మిషన్లతో చెల్లింపులు చేస్తే.. మరికొందరు సెల్‌ఫోన్లలో యాప్స్ ద్వారా నగదును బదిలీ చేస్తున్నట్టు తెలుస్తున్నది. అయితే జేబులో ఒక్క రూపాయి లేకున్నా చేతిలో సెల్‌ఫోన్లు పట్టుకొని పేకాడుతుండగా, పెద్ద మొత్తంలోనే డబ్బులు ట్రాన్స్‌ఫర్ జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే పలు ఇండ్లల్లో నగదు రహిత పేకాట స్థావరాలు ప్రారంభమైనట్లు సమాచారం కాగా, గతంలో పేకాట స్థావరాలను నిర్వహించిన వారే సాంకేతిక నైపుణ్యాన్ని వంటబట్టించుకొని ఈ శిబిరాలను నడుపుతున్నట్టు తెలుస్తున్నది.

సులువుగా ఆట :-

జూదరులకు నగదు రహిత ఆట కలిసి వచ్చింది. గతంలో జూదం ఆడేందుకు పెద్ద తతంగమే ఉండేది. జూదం నిర్వహించే స్థలం, రక్షణ మార్గాలు, ఆడే వారికి చాయ్ నుంచి మొదలు కొని మందు వరకు ఏర్పాట్లు తదితర వ్యవహారం సాగేది. దీంతో నిర్వాహకులు, జూదరులు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని పేకాట స్థావరాలకు వెళ్లేవారు. ఆయా ప్రాంతాల్లో పదుల సంఖ్యలో జూదరులు, బైకులు, కార్లు నిలిచి ఉండేవి. ఒకరకంగా పేకాట స్థావరాల వద్ద పెద్ద కోలాహలమే ఉండేది. పోలీసులు దాడి చేసే సందర్భంలో అందరి వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు పట్టుపడేవి. బైకులు, కార్లు ఉండడంతో విధిలేని పరిస్థితుల్లో జూదరులు దొరికిపోయేవారు. ఇక పేకాడేవారి వద్ద డబ్బులు పట్టుబడడంతో పోలీసులు కచ్చితంగా కేసులు నమోదు చేసే వారు. అయితే ఇప్పుడు నగదు రహిత వ్యవహారం నేపథ్యంలో జూదం ఆడేవారి వద్ద ఒక్క రూపాయి కూడా దొరకడం లేదు. గతం కంటే సేఫ్‌గా పేకాడుకునేందుకు అవకాశాలు ఏర్పడ్డాయని, ఎవరితోను ఇబ్బందులు లేవని, కేసులయ్యే అవకాశాలు తగ్గిపోయాయని జూదరులు అంటున్నారు. క్రెడిట్ కార్డు ఉంటే చాలు పేకాటకు లైసెన్స్ దొరికినట్లేనని చెబుతున్నారు. నగదు రహిత లావాదేవీల వ్యవహారానికి ప్రాధాన్యత పెరగడం, సాంకేతిక నైపుణ్యం ఇలా ఉపయోగపడడంతో పేకాటరాయుళ్లకు అడ్డు లేకుండా పోయింది.

ఏది ఏమైనా పెరిగిన సాంకేతిక నైపుణ్యత జనావళికి మంచి చేయాలి గానీ, ఇలా తప్పుడు చర్యలకు సైతం ఊతంగా నిలుస్తుండడంపై పలువురు మండిపడుతున్నారు.

రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామము నందు ఒంగోలు ఆత్మ వారి సౌజన్యంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో బహుళ పంటల సాగు అను అంశంపై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. 360 రోజులు ఏదో ఒక పంట తప్పనిసరిగా పొలంలో సాగు చేయాలని తద్వారా రైతులకు పలు పంటల్లో దిగుబడులు వచ్చి ఆదాయపు వనరులు సమృద్ధిగా ఉండునని తెలిపారు. అలాగే కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకట శేషమ్మ పాల్గొని రైతులకు వరి పంటలో అధిక దిగుబడులు వచ్చే నూతన వంగడాల గురించి మరియు సాగు ఖర్చు ఎలా తగ్గించుకోవాలి అనే విషయాల గురించి విపులంగా వివరించారు. కార్యక్రమానికి ఆత్మ బి.టి.యం కృష్ణ పాల్గొని ఆత్మ ద్వారా నిర్వహించబడు విజ్ఞాన యాత్రలు గురించి , డెమోల గురించి మరియు శిక్షణల గురించి వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా బ్రహ్మాస్త్రం కషాయం తయారు చేసే విధానం చేసి చూపించారు.

కార్యక్రమానికి గ్రామ సహాయకులు ప్రభాకర్, అజయ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకట్రావు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు రైతు మృతి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: బెండ తోటలో పొలం పనులు చేస్తున్న రైతు పాము కాటుకు గురై మృతి చెందిన సంఘటన జరిగింది. మండలంలోని చెన్నాయపాలెం గ్రామంలో శనివారం చోటుచేసుకున్న ప్రమాద ఘటనపై స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రైతు జంగిటి శ్రీనివాసరావు రోజువారి పలులో భాగంగా తన బెండ తోటకు వ్యవసాయ పనులు నిమిత్తం వెళ్ళాడు తోటలో పనిలో నిమగ్నమైన శ్రీనివాసరావును పాముకాటు వేసింది. ప్రమాద ఘటనలో బండ తోటలోని అపస్మారది లోకి వెళ్ళిన శ్రీనివాసరావు మృతి చెందారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని విగ్రహానికి తరలించి ప్రమాద సంఘటనపై పిడుగురాళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నిర్విరామ శ్రమ విజయ రహస్యం

విశాలాంధ్ర-వినుకొండ: జీవితంలో అనుకున్నా లక్ష్యాన్ని సాధిం చేందుకు నిర్విరామంగా శ్రమిస్తే విజయం సొంతం అవుతుందని స్థానిక కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి.సీతారాం బాబు అన్నారు. డీఎస్సీ 2025లో తమ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకొని ఉపాధ్యా య ఉద్యోగాలు సాధించిన నలుగురు అభ్యర్థులను ఆయ న ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు రావిపాటి అంజలీదేవి (ఎస్ఏ సోషల్), కంచర్ల శ్రీనివాసరావు (ఎస్ఏపిఈ), షేక్ కరీమున్నిసా బేగం (ఎస్ ఏ సోషల్), ఎం. జ్యోతి (ఎస్‌జిటి)లకు ప్రిన్సిపల్ ఆర్ యోగి, అధ్యాపకులు అభినందించారు.

జంట హత్యల కేసులో విచారణకు పిన్నెల్లి సోదరులు

విశాలాంధ్ర-మాచర్ల: ఈ ఏడాది మే 24న వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామ సమీపంలో తెదేపా నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులను కారుతో ఢీ కొట్టి, బండరాయితో మోది హత్య చేసిన జంట హత్యల కేసులో 6వ నిందితుడు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, 7వ నిందితుడైన ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఈ కేసులో విచారణకై శనివారం మాచర్ల రూరల్ సర్కిల్ పోలీసుస్టేషన్‌కు హాజరయ్యారు. ఉదయం 10:30 గంటలకు డీఎస్పీ జగదీష్ పర్యవేక్షణలో రూరల్ సీఐ షేక్ నఫీజ్ భాష ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఒక్కొక్కరిని విడివిడిగా అధికారులు విచారిస్తున్నట్లు తెలిసింది. ముందుగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మధ్యాహ్నం 3 గంటల వరకు విచారించి 170 ప్రశ్నలకు సమాధానం తీసుకున్నట్లు, తర్వాత పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని తిరుపతిలో 140 ప్రశ్నలతో సమాచారాన్ని సేకరించినట్లు సమాచారం. విచారణలో పిన్నెల్లి సోదరులను వైసీపీ స్టేట్ లీగల్ సెల్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది రామలక్ష్మారెడ్డి న్యాయవాదులు సమక్షంలో విచారణ జరిగింది. అయితే ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం వీరు మొదట హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టులో అరెస్టు నుంచి ఊరట లభించింది. కేసు విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు విచారణకు పిలవటంతో విచారణకు హాజరయ్యారు. ఏడాదిన్నర తర్వాత ఎమ్మెల్యే సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి మాచర్ల కి రావడంతో విషయం తెలుసుకున్న నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు నాయకులు పట్టణానికి భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణ సిఐ ప్రభాకర్, కారంపూడి సిఐ శ్రీనివాసరావులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కువ మంది ఆ పరిసర ప్రాంతాలకు రాకుండా చర్యలు తీసుకున్నారు.

మహిళా వాలంటీర్లకు శిక్షణ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : హెూప్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పీవీపురం బాలకీర్తి నిలయంలో శనివారం బేస్తవారిపేట, కోమరోలు మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది మహిళా వాలంటీర్లకు ఉపాధి అవకాశాలపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జె. రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంఇజి, ఏపీ ఎఫ్ పీఎస్ లాంటి వివిధ రకాల ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా వ్యవసాయదారులకు వివిధ రకాల పథకాలకు సంబంధించి శిక్షణను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ గోపు భూపతిరెడ్డి మాట్లాడుతూ ఉత్పత్తి అయ్యే వస్తువులను సుదూర ప్రాంతాలకి వెళ్ళి మార్కెటింగ్ చేయగల సామర్థ్యాన్ని మహిళలు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఓసీహెచ్ నరసింహులు, కోశాధికారి గడ్డం ఓబయ్య, మహిళా వ్యవసాయదారులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతి సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-దర్శి : మహాకవి గుర్రంజాషువా130వ జయంతి సభను జయప్రదం చేయాలని దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ప్రచార కరపత్రాల ఆవిష్కరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారంఉదయం 10 గంటలకు దర్శి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి సభజరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ పరిటాల శ్రీనివాసరావు రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్ రాచపూడి మోషే, గుడిమెట్ల నెమ్మేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరు లోని ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ సేవ స్వచ్ఛభారత్ కార్యక్ర మంపై గ్రామ సెక్రెటరీ సచివాల యం సిబ్బంది సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇన్చార్జి ఎంపీడీవో రాధిక మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని వ్యాధుల ప్రబలకుండా ప్రజల్లో శుభ్రత గురించి తెలియజేయాలన్నారు. అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం జరిగించాలని రెండు రోజుల శిక్షణ తరగతుల్లో తెలియజేశారు. సర్పంచ్ మద్దిరాల మమత సచివాలయం సిబ్బంది గ్రామ సెక్రెటరీ మధు మాలతీ వెంకట్రావు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

దోర్నాల-ఆత్మకూర్ వాహనాల రాకపోకలు బంద్



విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఇటీవల కురుస్తున్న వర్షాలకు బైర్లుటీ వద్ద ఉన్న సిద్దాపురం గ్రామంలో చెరువు నిండి రోడ్డుపై నీళ్లు ఉధృతంగా రావడంతో కర్నూల్ గుంటూరు వెళ్లే వాహనాలను శనివారం పోలీసులు దారి మళ్ళించారు. సమాచారం అందుకున్న వెంటనే దోర్నాల పోలీసులు ఏఎస్ఐ కృష్ణమూర్తి, రైటర్ మోహన్ దోర్నాల నుంచి కర్నూలు వెళ్లే వాహనాలను దోర్నాల నుండి దేవరాజు గట్టు, కంభం , గిద్దలూరు మీదుగా వాహనాలను మళ్లించారు. అలాగే ఆత్మకూరు దోర్నాల వెళ్లి వాహనాలకు దేవరాజు గట్టు మీద తరలించారు. దోర్జాల ఆత్మకూర్ రాకపోకలు నిలిచిపోయాయి. కనుక పోలీసులు దగ్గర ఉండి వాహనాలు దారి మళ్లిస్తున్నారు.

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-పామూరు : ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణంలో ఆకుకూరలు, చిరుధాన్యాలు, కూరగాయలు ఆహారాన్ని తీసుకోవాలని పామూరు, వగ్గంపల్లి సెక్టార్ల అంగన్వాడీ సూపర్వైజర్లు గోళ్ల పద్మజ, ఎంవీఎస్ పార్వతిలు అన్నారు. శనివారం 8వ రాష్ట్రీయ పోషణ్ మాసం సందర్భంగా మండల కేంద్రమైన పామూరు శిశు మందిర్ పాఠశాల, నర్ర మారెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వేర్వేరుగా అంగన్వాడీల ఆధ్వర్యంలో పోషక మహెూత్సవం 2025 వేడుకలను నిర్వహించారు. శిశు ,చిన్న పిల్లలు ఎలాంటి ఆహారం తీసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ గోళ్ల .పద్మజ , స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, టాటా ఫౌండేషన్ ప్రతినిధి గోపిలు మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం, బిడ్డకు తల్లిపాలు రోజుకి 12సార్లు ఇవ్వాలి. ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలనే పట్టించడం, ఆ తర్వాత పోషకాహారంతో కూడిన ఆహారం ఇవ్వడం చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులకు, 0 నుండి 2 సంవత్సరాల పిల్లలకు ఎలాంటి ఆహారం ఇవ్వాలో తెలియజేశారు. అంగన్వాడీ సెంటర్లో ఇచ్చే ఆహారం గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాల్య వివాహాలు నిర్వహిస్తే 1 లక్ష రూపాయలు జరిమానా 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించబడుతుందని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్టు మీ దృష్టికి వస్తే 1098 లేదా 100 లేదా ఐసిడిఎస్ వారికి కానీ, స్వచ్ఛంద సంస్థల కు కాని సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు, ఆయాలకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ నాయకులు కోటేశ్వరావు కోరారు. స్థానిక గుజ్జుల ఎల మందారెడ్డి స్మారక భవనంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ అధ్యక్షరాలు వై పుల్లమ్మ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. యూనియన్ మండల అధ్యక్షురాలు పుల్లమ్మ మాట్లాడుతూ వేతనాలు పెంచాలని, ముఖ్యంగా ఉద్యోగ భద్రతను కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. వచ్చేనెల 11,12 తేదీల్లో విజయవాడలో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, మధ్యాహ్న భోజన కార్మికులు, స్లీపర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆమె కోరారు. వేతనాలు నెలనెల అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పి.వి కొండయ్య, వి సుబ్బమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు,ఆయాలు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎస్సై మురళి

విశాలాంధ్ర-దర్శి : నేటి యువత విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ని అంతం చేయాలని దర్శి ఎస్ఐ ఏం మురళి అన్నారు. ఈ సందర్భంగా దేశ స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా స్థానిక మాస్టర్ కాలేజీ నందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అధ్యక్షతన సదస్సుని ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్య అతిథిగా ఎస్ఐ ఎం మురళి పాల్గొని మాట్లాడుతూ నేటి విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం మంచి మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలకి ఎదగాలని అన్నారు. దేశ సాయంత్రం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 23 సంవత్సరాల వయసులోనే ప్రాణాలు త్యాగం చేసిన భగత్ సింగ్ రాజ్ గురు సుక్దేవ్లు నీ జయంతి సందర్భంగా స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య. మాస్టర్ కాలేజీ యాజమాన్యం నవులూరు సుధాకర్. పోతురాజు. ఆంజనేయులు.డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ఆర్జెసి పాల్. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

'స్వచ్ఛత హి సేవ'తో ఆరోగ్యవంతమైన సమాజం

విశాలాంధ్ర-వెలిగండ్ల : గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్వచ్ఛత హి సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెలిగండ్ల మండల పరిషత్ కార్యాలయా ఆవరణలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని "స్వచ్ఛత హి సేవ" ద్వారా ఆరోగ్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యం అందరు చురుకుగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎడవల్లిలో పోషణ మాసోత్సవం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కొర్రప్రోలు సెక్టార్ లోని ఎడవల్లి గ్రామంలో 8వ రాష్ట్రీయ పోషణ మసోత్సవం సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాకి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వెంకట్రావు హాజరయ్యారు. సూపర్వైజం అంజమ్మ మాట్లాడుతూ ప్రజలందరూ మంచి పౌష్టికాహారం ప్రతిరోజు తీసుకుంటూ మంచి ఆరోగ్య వంతులుగా ఉండాలని తెలియజేశారు. ఐటీసీ ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వెంకట్రావు మాట్లాడుతూ కుటుంబ సుపోషణలో పురుషుల యొక్క బాగస్వామ్యం మరియు ప్రాముఖ్యతను గురించి వివరించారు. అనంతరం అందరితో పౌష్టికాహార ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీచేశారు.ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ అంజమ్మ, ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రావు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆషా వర్కర్ ,తల్లులు, గ్రామస్తులు, కిషోలి బాలికలు,పిల్లలు పాల్గొన్నారు.

శ్రీ లలితా త్రిపుర సుందరిదేవిగా దుర్గామాత

విశాలాంధ్ర-ముండ్లమూరు : విజయదశమి శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించు కొని మండలంలోని పలు గ్రామాలలో శనివారం ఆశ్వీయుజ మాసం శుక్లా షష్టినాడు దేవాలయాల్లో అమ్మవారు కనక దుర్గ అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని బ్రహ్మంగారి చెట్టు వద్ద ఏర్పాటుచేసిన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా కనకదుర్గమ్మగా దర్శనమిచ్చారు. పూజారి దుర్భాకుల నగేష్ శర్మ వేద మంత్రోచరణలతో కుంకుమ పూజ, అష్టోత్తర శతనామావళి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం వద్ద అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.

పర్యాటక కేంద్రంగా కంభం చెరువు

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మన్ నూకసాని బాలాజీ ఇటీవల కంభం చెరువుకు సందర్శించి రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు అనుమతితో రూ. 35కోట్ల తో కంభం చెరువు అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధంగా ఉందని వారు తెలిపారు. దీంతో కంభం చెరువు అందాలు రూపుమారి పర్యాటకులకు ఆకర్షితమవుతుంది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద చెరువుల్లో రెండవదైన కంభం చెరువుకు వరద నీరు పోటెత్తింది. కంభం చెరువుకు గత కొద్దిరోజులుగా నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో చెరువు జలకళ సంతరించు కుంది. నిండుకుండలా ఉన్న చెరువును సందర్శించేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. నీళ్లు అడుగంటుతున్న సమయంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మళ్లీ చెరువులో నీటిమట్టం పెరగడంతో కంభం చెరువుపై ఆధారపడి పంటలు వేసే రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువును 15వ శతాబ్దంలో గుండ్లకమ్మ నదిపై శ్రీకృష్ణ దేవరాయల కాలంలో అయన సతీమణి జగన్మోహిని నిర్మించారు. ఆసియా ఖండంలోనే మానవ నిర్మితమైన చెరువుల్లో అతిపెద్దది.

కంభం చెరువుకు అంతర్జాతీయ గుర్తింపు :-

ఆసియాలోనే రెండో అతిపెద్ద చెరువుగా ఉన్న కంభం చెరువుని ప్రపంచ చారిత్రక వారసత్వ సాగునీటి నిర్మాణాల జాబితాలో చేరుస్తున్నట్లు ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ (ఐసీఐడీ) సంస్థ అధికారికంగా ప్రకటించింది. చెరువు అన్న పేరే కాని ఇది ఓ పెద్ద ఆనకట్టలా ఉంటుంది. కంభం చుట్టుపక్కల మెట్ట ప్రాంతరైతులకు ఈ చెరువు నీరే ప్రధాన వనరు. చెరువు పూర్తి నీటి సామర్థ్యంతో ఉంటే చుట్టు పక్కల కంభం, బేస్తవారి పేట, అర్థవీడు మండలాల్లో అధికారికంగా 19 గ్రామా ల్లోని 10 వేల ఎకరాలకు సాగునీరు అందు తుంది.. 2 లక్షల జనాభాకు తాగునీరు అందిస్తుంది.

పండగల కోలాహలం :-

గరికతొక్కుడు(తేరాతేజీ) పండుగల్లో వేలాది మంది ప్రజలు చెరువుకట్టపైకి వస్తుంటారు. అదేవిధంగా వినాయక చవితి నిమజ్జనం రోజు భక్తులు పోటెత్తుతారు. ఈ చెరువుకు వెలిగొండ ప్రాజెక్టు పథకం ద్వారా శాశ్విత సాగునీటి పారుదల ఉండేలా పనులు జరుగుతున్నాయి. ఈ చెరువుకు వెలిగొండ ప్రాజెక్టు పథకం ద్వారా 0.5 టీఎంసి శాశ్విత సాగునీటి పారుదల ఉండేలా పనులు జరుగుతున్నాయి.

క్విస్‌లో దసరా సంబరాలు

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో దసరా సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారిని తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. క్లాసికల్, ఫోక్ , వెస్ట్రన్ పాటలకు విద్యార్థులంతా ఆడిపాడారు. దసరా సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నవదుర్గల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. దసర సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు, ఆర్ట్, పెయింటింగ్, మెహందీ తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కల్చరల్ డీన్ డాక్టర్ నవనీతకృష్ణ పర్యవేక్షించారు.

'శ్రీరాం' ఆధ్వర్యంలో విద్యార్థులకు బస్సు పాస్‌లు అందజేత

విశాలాంధ్ర-ఒంగోలు: కొత్తపట్నం హైస్కూల్‌లో చదివే విద్యార్థులకు ఒంగోలు శ్రీరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత బస్‌పాస్‌లను పంపిణీ చేశారు.విద్యాభివృద్ధి కోసం, విద్యార్థులు బడి మానెయ్యకుండా ప్రతి రోజూ పాఠశాలకు వెళ్ళేలా చూడటం కోసం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కొత్తపట్నం హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా ఆర్ టి సి బస్ పాసులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ చాపల వంశీ కృష్ణ, డాక్టర్ చాపల శాంత కుమారి ఈ ఉచిత బస్సు పాసులను కొత్తపట్నం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బలిశెట్టి శ్రీనివాసరావు కి అందజేయడం జరిగింది. స్కూల్ అధ్యాపకులు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా పాల్గొన్నారు.

శాకాంబరీదేవి అలంకరణలో ఈశ్వరీదేవి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో కొలువైన ఈశ్వరీదేవి అమ్మవారు దసరా నవరాత్రుల సందర్భంగా శనివారం శాకంబరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆశ్రమ అర్చకులు మణిశర్మ గణపతి పూజ, శ్రీ చక్ర అర్చన, అభిషేకాలు, శ్రీలక్ష్మీ అష్టోత్తర శతనామావళి, మహా నైవేద్యాలు సమర్పించి మహిళలతో మంగళ హారతులిప్పించ్చారు. పెద్దన్నపాలెం గ్రామానికి చెందిన పోశం అంజిరెడ్డి భక్తులకు అల్పాహారం అందజేశారు.

'పేస్'లో ఫ్లట్టర్ శిక్షణ

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్లట్టర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో మూడవ సంవత్సరం ఏఐ అండ్ డిఎస్ విభాగం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ జ్ఞానాన్ని విస్తరించుకున్నారు. ఫ్లట్టర్ డెవలపర్, క్లౌడ్ టెక్నాలజీస్ ప్లాట్‌ఫామ్ ఎల్ ఎల్ పి, హైదరాబాద్, తెలంగాణ నుండి విచ్చేసి ముఖ్య అతిథిగా పరవేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించ దానికి కృషి చేసిన అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు.

వైద్య విద్య ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- వైసీపీ లీగల్ సెల్ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర -ఒంగోలు: వైద్య విద్యను ప్రైవేటుకు అప్పగించే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని వైసిపి లీగల్ సెల్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసీపీ అధినేత వైయస్ జగన్ పిలుపుమేరకు ఒంగోలులో వైసీపీ లీడర్ సెల్ ఆధ్వర్యంలో విద్యను ప్రైవేటీకరణను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించి, జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్యాన్ని ప్రైవేటీకరించటం దుర్మార్గమన్నారు. ఈ రెండు శాఖలు ప్రభుత్వ రంగంలోనే ఉండాలన్నారు. మెడికల్ కళాశాలు ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. పి పి పి విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వ హయాం కాలంలో రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలు మంజూరయ్యాయి అన్నారు. వాటిని పూర్తి చేయటంలో విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, ఒంగోలు నియోజక వర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ధర్నాసి హరిబాబు, కొండేపి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు దారా మాధవరావు, మార్కాపురం నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు భూపని కాశయ్య, సుండి నల్లమలుపు సుబ్బారెడ్డి, ఎర్రగొండపాలెం లీగల్ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ఎం సుబ్బారెడ్డి, ఒంగోలు నగర లీగల్ సెల్ ప్రెసిడెంట్ కాకుటూరి సంపత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు చావలి రమేష్, బాబురావు, జిల్లా లీగల్ కమిటీ సభ్యులు భీమిరెడ్డి నాగమల్లేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, ధర్నాసి రామారావు, వెంకటేశ్వర రెడ్డి, తోట సుధారాణి పాల్గొన్నారు.

29న కనిగిరిలో మీకోసం గ్రీవెన్స్

విశాలాంధ్ర -వెలిగండ్ల : ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు మీకోసం గ్రీవెన్స్ కార్యక్రమం ఈనెల 29వ తేదీ సోమవారం కనిగిరిలో ఆర్డీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్నందున మండలంలోని ప్రజలు మీరు మీ సమస్యలను నేరుగా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఎస్. వాసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజాబాబు హాజరవుతారని వెలిగండ్ల మండల ప్రజలు నేరుగా సోమవారం జరుగు మీకోసం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మహిళా ఆరోగ్యం కోసం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర-పెద్దారవీడు : చట్ల మిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని సానికవర ము గ్రామం నందు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంను శనివారం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకించి మహిళా ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్క మహిళ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సర్పంచ్ మూల రమణారెడ్డి, బీజేపీ నాయకులు బొచ్చు మల్ల రెడ్డి మరియు ఎంపీహెచ్ఈఓ బి. సత్యామయ్యలు సరస్వతి, చైతన్యలు దేవమని, బేగం హెల్త్ అసిస్టెంట్ ల్యాబ్ టెక్నీషియన్ భరత్ భూషన్ బి. నవీన్ కుమార్,ఆశా కార్యకర్తలు స్వర్ణ, సంతోషమ్మ ఎస్తేరు రాణి, నారాయణమ్మ, నారాయణమ్మ రేజినాలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అప్రజాస్వామ్యక ఎమర్జెన్సీ పాలన

- హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం
- కార్యకర్తలకు, బాధితులకు అండగా వైసీపీ డిజిటల్ డైరీ

విశాలాంధ్ర -ఒంగోలు: రాష్ట్రంలో అప్రజాస్వామ్యక ఎమర్జెన్సీ పాలన సాగుతుందని వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవి బాబు ధ్వజమెత్తారు. స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో శనివారం వైసిపి డిజిటల్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చుండూరి రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుంది అన్నారు. వైసీపీ కార్యకర్తలే లక్ష్యంగా పోలీసులు కేసులు బనాయిస్తున్నారని, సోషల్ మీడియాలో సామాన్య ప్రజలు తమ అభిప్రాయాన్ని పంచుకున్న కేసులు బనాయిస్తున్నారని, వ్యక్తిగత అభిప్రాయాన్ని కూడా పంచుకునే స్వేచ్ఛ రాష్ట్రంలో లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న వైసీపీ కార్యకర్తలకు, బాధిత ప్రజలకు జగన్ ప్రవేశపెట్టిన వైసిపి డిజిటల్ డైరీ అండగా నిలుస్తుంది అన్నారు. బాధితులు తమ బాధలను డిజిటల్ డైరీలో లాగిన్ అయి పంచుకోవాలన్నారు. జగన్ 2.0 పాలనలో డిజిటల్ డైరీలో నమోదైన ప్రతి ఒక్క బాధితుడి సమస్యను ప్రత్యేక కమిటీ వేసి పరిష్కరిస్తామన్నారు. వైసిపి ఒంగోలు పార్లమెంటు నియోజక వర్గం పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కస్మూర్తి ఆదె న్న, వై వెంకటేశ్వరరావు, కటారి శంకర్, బొట్ల సుబ్బారావు, దాసరి కరుణాకర్, రొండా అంజిరెడ్డి, దేవరపల్లి అంజిరెడ్డి, పాలడుగు రాజీవ్, వేముల శ్రీకాంత్, పులుసు సురేష్, పిగిలి శ్రీనివాసులు సురేందర్ రెడ్డి, కోణం గౌతం పాల్గొన్నారు.

సింగరకొండలో హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - అద్దంకి : హైకోర్టు జడ్జి వై.లక్ష్మణరావు శనివారం సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. జడ్జికి ఆలయ పూజారులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆయనను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి కోర్టు న్యాయమూర్తి అఖిల,బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై. శ్రీనివాసరావు,న్యాయవాదులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్రీడలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : రెవిన్యూ అసోసియేషన్ బాపట్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ వినోద్ కుమార్ సౌజన్యంతో బాపట్లలో అక్టోబర్ 10,11 తేదీలలో జరగనున్న రెవిన్యూ క్రీడలను జయప్రదం చేయాలని అద్దంకి తహసిల్దార్ శ్రీచరణ్ రెవిన్యూ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శనివారం క్రీడలకు సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు, పంగులూరు తహసిల్దార్లు రవిబాబు, సింగారావు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : బండివారిపాలెంలో ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను శనివారం పంపిణీ చేశారు.ఆ గ్రామ మాజీ సర్పంచ్ పసుపులేటి కోటేశ్వరరావు రెవెన్యూ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల వలన సరకుల పంపిణీలో అవకతవకలు లేకుండా కార్డుదారులకు చేరేందుకు ఉపయోగపడనున్నట్లు తెలిపారు. అలాగే ఏమైనా మార్పులు చేర్పులు చేసేందుకు రెవెన్యూ సిబ్బంది వారిని సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

ఇటుక ట్రాక్టర్ కిందపడి ఇద్దరు మహిళా కూలీలు మృతి

విశాలాంధ్ర - అద్దంకి : ఇటుక ట్రాక్టర్ కిందపడి ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందిన సంఘటన అద్దంకి మండలం తిమ్మాయపాలెంలో శనివారం జరిగింది.తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన ఇటుక బట్టీ కూలీలు కొప్పుల స్వరూప రాణి (40) వేము నర్సులు (55) తిమ్మాయపాలెం ఇటుక బట్టీల వద్ద ట్రాక్టరు ఇటుక లోడు చేసుకొని ఇటుక ట్రాక్టర్ మీద వస్తుండగా తిమ్మాయపాలెంలో ట్రాక్టర్ అదుపుతప్పడంతో ట్రాక్టర్ల కింద పడి ఇరువురు అక్కడికక్కడే మృత్యువాతకు గురయ్యారు.సంఘటన స్థలాన్ని అద్దంకి సీఐ సుబ్బరాజు పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

భూముల రీ సర్వే పై గ్రామసభ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భూముల రీ సర్వే ద్వారా రైతులకు, ప్రజలకు మేలు చేకూరుతుందని చీరాల మండల తహశీల్దార్ కె.గోపీకృష్ణ అన్నారు. మండలంలోని బుర్లవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో భూముల రీ సర్వేపై ర్యాలీ నిర్వహించారు.అనంతరం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో తహశీల్దార్ మాట్లాడుతూ వివాదాలకు తావు లేకుండా ఖచ్చితత్వంతో నిర్దిష్టంగా నిర్వహించే భూముల రీ సర్వే వలన ప్రజలకు మేలు కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల మండల సర్వేయర్ బి.బసవాచార్యులు,ఇతర అధికారులు, సిబ్బంది ,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జివి నాగేశ్వరరావుకు అభినందన సత్కారం

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,టిడిపి పార్టీ రేపల్లె నియోజవర్గ కార్యాలయ ఇన్చార్జి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర చేనేత విభాగం మాజీ ప్రధాన కార్యదర్శి జివి నాగేశ్వరరావు విజయవాడ కనక దుర్గా దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నియమితులైన సందర్భంగా రేపల్లె పట్టణ టిడిపి కార్యాలయంలో అభినందన సభ జరిగింది.ఈ సందర్భంగా నాగేశ్వరరావును టిడిపి పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి జి.శ్రీనివాసరావు, కృష్ణ పశ్చిమ డెల్టా సాగునీటి సంఘాల చైర్మన్ పి.మురళీధర్‌రావు,పట్టణ టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ,మాజీ అధ్యక్షులు పట్టాభి రామారావు, పార్టీ నాయకులు శివ సుబ్రహ్మణ్యం, ధర్మతేజ, రవిశంకర్, సూర్య రాజు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు టి.మల్లికార్జునరావు, పట్టణ తెలుగు యువతఅధ్యక్షులు సలీం, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము,నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శి టి.సాయిబాబు, తెలుగు మహిళ ప్రతినిధులు అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు ఆయా వార్డుల అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఇదే విధంగా నిజాంపట్నం మండల ఫైబర్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టిడిపి నాయకులు నాయుడు గోపి, నిజాంపట్నం మండల టిడిపి అధ్యక్షులు దండుప్రోలు వెంకటేశ్వరరావు,కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓ.వెంకట్ యాదవ్,నగరం మండలం మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య,మాజీ జడ్పిటిసి మేక శివరామకృష్ణ,నగరం మండలం టిడిపి అధ్యక్షులు చింతల సుబ్బారావు,చెరుకుపల్లి మండల టిడిపి అధ్యక్షులు తాత ఏడుకొండలు,టిడిపి బీసీ సెల్ కార్యదర్శి దివి రాంబాబు, చెన్నమల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కందుల వెంకటేశ్వరరావు, నూకాలమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ వంగర శ్రీనివాసరావు,పేటేరు గ్రామ టిడిపి అధ్యక్షులు గోలి రామ శేషగిరి రావు,మాజీ ఉపసర్పంచ్ డివిఎస్ఆర్ శాస్త్రి,మండల బీసీ సెల్ కార్యదర్శి దీవి ధనుంజయ రావు,రేపల్లె మండల టిడిపి అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు,బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కే.వెంకటేశ్వరరావు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి తాను అందిస్తున్న సేవలను గుర్తించి కనకదుర్గమ్మ దేవస్థానం పాలకమండలిలో స్థానం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఆయన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పర్చూరు : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్చార్జి ఎంపీడీవో వెంకటస్వామి పేర్కొన్నారు.స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పర్చూరు పంచాయతీ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల ఆవరణలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలలో మురుగునీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలపారు. వర్షాకాల సీజన్లో త్రాగే నీటి ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అలాగే దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి జాగ్రత్తలు వహించాలని సూచించారు. పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమం ప్రతిరోజు క్రమం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు.మురుగు నీటి కాలువలో పూడికలు తీయాలని,బ్లీచింగ్ చల్లాలని సిబ్బందిని ఆదేశించారు.ప్రజలందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కొసనా సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి మస్తాన్ రావు, పంచాయతీరాజ్ ఏఈ పి.శ్రీనివాస రావు, ఏవో శకుంతల, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రాలను శుభ్రపరచిన శానిటరీ వర్కర్లు

విశాలాంధ్ర - రేపల్లె : ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా పర్యాటక స్థలాలైన హంసల దీవి, నిజాంపట్నం, దిండి, భట్టిప్రోలు బౌద్ధారామం, పుణ్యక్షేత్రాలైన మోపిదేవి,మోర్తోటలను సందర్శించే వారిని దృష్టిలో పెట్టుకొని రేపల్లె పురపాలక సంఘ అధికారులు, రైల్వే అధికారులు కలిసి శనివారం రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతాహి సేవ,స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాన్ని జరిపారు. పర్యాటక స్థలాలను సందర్శించటానికి వచ్చే ప్రయాణికులకు పరిసరాల పరిశుభ్రతపై వారంలో ఒక్క రోజు ఒక్క గంట అయినా శ్రమ దానం చేయాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని సూచనలు చేసి, పారిశుధ్య పనివారలతో రైల్వే స్టేషన్ ఆవరణను శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ సతీష్, శానిటరి ఇన్స్పెక్టర్ ఏ.రామచంద్ర రావు, ఆర్పిఎఫ్ ఏఎస్ఐ వెంకటప్పయ్య,ఆర్ పిఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ రాంబాబు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిహెచ్ నారాయణ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబులతో కలిసి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్, పోస్టర్ ఆవిష్కరించారు. డిజిటల్ బుక్, క్యూఆర్ కోడ్ ప్రధాన ఉద్దేశం అధికారులు ప్రజలను ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇబ్బంది పెట్టిన, అధికార పార్టీ నాయకులు ప్రజలను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ఈ క్యూఆర్ కోడ్‌లో ఇబ్బంది పెట్టిన అధికారి పేరు,నాయకుడు పేరు, నమోదు చేస్తే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టం ముందు వారిని నిలబెట్టి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మన కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలకు సమాధానం ఈ డిజిటల్ బుక్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి జగనన్న ఇస్తున్న భరోసా అభయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి,జోగి రాజా, ఎంపీపీ హరిబాబు, వడ్డీముక్కల డేవిడ్,గవిని కృష్ణమూర్తి, ఏడుకొండలురెడ్డి, సముద్రాలు, నక్కా వీరారెడ్డి, చేంచయ్య, మాల్యాద్రి, యెహోషువ, బొద్దు విజయ్ కుమార్, నాయుడు జలరామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ శారీ హబ్‌ను ప్రారంభించిన తాండ్ర

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయం సెంటర్లో సిటీ యూనియన్ బ్యాంక్ ఎదురు మాజీ సైనికుడు గంపాల వెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకున్న వెంకట్ శారీ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి శారీ హబ్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారుపేరుగా చెప్పుకునే మాజీ సైనికుల కుటుంబ సభ్యులు వ్యాపార రంగాన అడుగుపెట్టడం సంతోషదాయకం అన్నారు. లాభాపేక్ష లేకుండా సరసమైన ధరలతో పేద బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటు ధరలతో సమాజ శ్రేయస్సే ధ్యేయంగా వ్యాపారా రంగంలోకి వచ్చిన వారిని ప్రోత్స హించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వెంకట్ శారీ హబ్‌ను బాపట్ల పట్టణం పరిసర ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎక్కువుగా ఆదరించాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణు గోపాల్ రెడ్డి, బాపట్ల అసోసియేషన్ అధ్య క్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి,సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జడ్పీటీసీ, రాష్ట్ర అసోసియేషన్ కమిటి గౌరవ సలహా దారులు సుంకర శేషగిరిరావు, బాపట్ల జాయింట్ సెక్రటరీ పీటా సారధి, బాపట్ల జిల్లా అసోసియేషన్ కోశాధికారి షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైని కులు కె.ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, అబ్దుల్ రజాక్, అట్ల శివ కేశవరెడ్డి, షేక్ ఖలీల్, తాడి వాక రుక్మధరరావు, డి.వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, మాజీ సైనికులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేపై గ్రామసభ

విశాలాంధ్ర - చిన్నగంజాం : మండలంలోని చిన్నగంజాం రెవెన్యూ గ్రామ సచివాలయంలో శనివారం రీ సర్వే అభ్యంతరాలపై గ్రామసభ నిర్వహించి రైతుల సమస్యలు తెలుసుకొని వాటిని ఎలా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు రైతులకు వివరంగా తెలియచేసి రీసర్వే ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రభాకర రావు మాట్లాడుతూ గ్రామంలో రైతులకు ఎటువంటి భూ సమస్యలు లేకుండా పరిష్కరించాలనే ధ్యేయంతో ఈ రీ సర్వే గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గ్రామాల్లో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రౌండ్ ట్రూథింగ్ జరిగేటప్పుడు రైతులు భూమి మీదకి వచ్చేటప్పుడు రైతుల యొక్క హక్కు పత్రాలు,ఆధార్,ఫోటోతో వచ్చి భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి సుజాత,మండల సర్వేర్ లోకేష్,దానియేలు,వీఆర్వో అమంచి సత్యనారాయణ, విలేజ్ సెక్రటరీలు,విఆర్ఏలు రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - సంతమాగులూరు : వెల్లలచెరువులో భూముల రీసర్వేపై శనివారం గ్రామసభ నిర్వ హించారు. సంత మాగులూరు మండల తహశీల్దార్ కె.రవి బాబు అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ తలపెట్టిన రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా గ్రామ ల్లో ఉన్న భూములకు సర్వేయర్లు ద్వారా కొలతలు వేయడం, ఆన్లైన్ చేయించి భూహక్కుదారులకు కేటాయించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సైదాబీ, శ్రీను, మండల టీడీపీ నేత చింతా రామారావు, సర్వేయర్ వినోద్ కుమార్, వీఆర్వోలు కరీం, బాబు పాల్గొన్నారు.

తంగేడుమల్లిలో 390 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : తంగేడుమల్లిలో స్వస్త్ నారీ-స్వశక్త్ పరివార్ అభియాన్ శిబిరాన్ని శని వారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మర్లపాటి రంగనాథబాబు అధ్యక్షతన సంతమాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య బృందం 390 మందికి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అర్హులైన వారికి ఎన్.సి.డి,పీఎంజేఏవై కార్డులను ఆన్లైన్ చేయించారు. ఈకార్యక్రమంలో సీహెచ్ఓ జాయ్‌బాబు, ఏఎన్ఎం గాయత్రీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీలలో సొంతవనరుల ఆదాయంపై శిక్షణ

విశాలాంధ్ర - జె.పంగులూరు : గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు గ్రామపంచాయతీలలో సొంత వనరుల ఆదాయము పెంచుటపై శిక్షణా కార్యక్రమం శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కోర్సు డైరెక్టర్ కె.స్వరూపరాణి అధ్యక్షతన జె.పంగులూరు మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గ్రామ పంచాయతీలలో ఇంటి పన్నులతో పాటు పన్నేతర ఆదా యం పెంచుకొనుటకు గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు అందరూ కృషి చేయాలని చెప్పారు.అనంతరం గ్రామపంచాయతీలలో సొంత వనరుల ఆదాయం పెంపుదల అలాగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ-ఆంధ్రపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం.పి.డి.ఓ కె.సుమంత్,రిసోర్స్ పర్సన్ బి.రాంబాబు పంచాయితీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలి

శాసన సభలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలోని సముద్ర తీరాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మద్దు లూరి మాలకొండయ్య శాసనసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లా డుతూ పిడుగురాళ్ల నుండి వాడరేవు వరకు 167 ఏ రహదారి నిర్మిస్తున్నారని అన్నారు. ఇప్పటికే చీరాల సముద్ర తీరానికి తెలంగాణా, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాలయిన రోడ్లు, ఇతర వసతులు అభివృద్ధి చేస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. బాపట్ల లోని సూర్యలంక నుండి చీరాల వాడరేవులను కలుపుతూ రోడ్డు నిర్మించవలసిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతులు అభివృద్ధి చేస్తే పర్యాటక రంగం వృద్ధి చెంది పర్యాటకులకు వసతులు అందుబాటు లోకి వస్తాయని వివరించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా కలెక్టరును సంప్రదించి పర్యాటక రంగం అభివృద్ధి చెందేలా చర్యలు చేపడతామన్నారు.

దళిత యువకులను హింసించడం అమానుషం

- పర్చూరు వైఎస్ఆర్సీపి ఇన్‌చార్జ్ గాదె మధుసూదన్

విశాలాంధ్ర - మార్టూరు : అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటులో కీలకంగా ఉన్నారనే ప్రమోద్ కుమార్ పోతులూరిలపై తప్పుడు కేసు బనా యించి చిత్రహింసలకు గురిచేసి హింసించటని పర్చూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గాదె మధుసూదన్ తీవ్రంగా ఖండించారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శిం చారు. వారి ఆరోగ్య పరిస్థితిని మెడికల్ ఆఫీసర్ అశోక్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని డాగర్లమూడిలో గత నెల రోజు లుగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంపై కొంత వివాదం జరుగుతున్నదని ఈ విగ్రహ ఏర్పాటులో యాక్టివ్‌గా ఉన్న జ్యోతి పోతులూరి, అల్లాడి ప్రమోద్ కుమార్,పై తప్పుడు కేసు బనాయించి స్టేషన్‌కు పిలిపించి చిత్రహిం సలు పెట్టటం సరైన పద్ధతి కాదని,అధికారం అనేది శాశ్వతం కాదని,ఐదు సంవత్సరాలకు ప్రభుత్వాలు మారుతాయన్నారు. అధికారులు వాస్త వాలను తెలుసుకొని నడుచుకోవాలని అధికార పార్టీ వారు ఏదో చెప్పారని అమాయకులపై తప్పుడు కేసులు బనాయించి కొట్టి చిత్రహింసలను గురి చేయటం సరైన విధానం కాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ విషయాన్ని మా రాష్ట్ర నాయకుడు దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రస్థాయిలో పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ జంపని వీరయ్య చౌదరి, ఖాదర్ బాషా, మైలా చిన్న నాగేశ్వరరావు, మండలంలోని దళిత నాయకులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్చి నూతన టవర్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మానవాళి శ్రేయస్సు కోసమే ప్రభువైన యేసు ఆత్మార్పణం చేసుకున్నారని ప్రభు సేవకులు రైట్ రెవరెండ్ రత్న మోహన్ కూరాకుల అన్నారు. గుళ్లపల్లిలో పరిశుద్ధ ఇమ్మానియేల్ లూథరన్ దేవాలయం నూతన టవర్ ప్రారంభోత్సవం సందర్భంగా క్రీస్తు సువార్త ఉజ్జీవ పండుగలను నిర్వహించారు. శనివారం సంఘ పెద్దలు, గ్రామస్తులు, సంఘ కాపరులను వెంటబెట్టు కొని తొమ్మిది గంటల ప్రాంతంలో ప్రారం భోత్సవం చేశారు. గ్రామస్తులు వారిని ఘనంగా సత్కరించారు. సంఘస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్న దాన కార్యక్రమంలో సుమారు 3000 పైచిలుకు ప్రజలు పాల్గొన్నారు. ప్రజలకు వాక్యోపదేశం చేసిన వారిలో రెవరెండ్ నామ రమేష్, రెవరెండ్ కే.పరిశు ద్ధరావు,రెవరెండ్ ఉన్నాం కిషోర్ బాబు, సంఘ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకా తప్పనిసరి

విశాలాంధ్ర - నగరం : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పక వేయించాలని మంత్రిపాలెం గ్రామీణ పశు వైద్య శాల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఆర్.విజయ సారథి సూచించారు. నగరం మండలం మంత్రి పాలెం గ్రామీణ పశువైద్యశాల పరిధిలోని బొడ్డు వారిపాలెం గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందుగా ఈ టీకాను వేయించి జాగ్రత్త వహించాలని చెప్పారు.ఈ వ్యాధి సోకిన పాడి గేదెలలో పాలు గణనీయంగా తగ్గడంతో పాటు పశువులు ఈసుకుపోతాయన్నారు.ఈ వ్యాధి సోకిన పాడి పశువుల పాలను దూడలు తాగితే చనిపోతాయన్నా రు.ఈ టీకాను పశువులకు వేయిస్తే పశువులు ఈసుకుని పోకుండా ఆరోగ్యం గా ఉంటాయని చెప్పారు.మంత్రిపాలెం గ్రామీణ పశువైద్యశాల పరిధిలోని మంత్రిపాలెం, నాగల వారిపాలెం, బొడ్డువారిపాలెం గ్రామాలలో ఈ నెల 15వ తేదీ నుండి అక్టోబరు 15 వ తేదీ వరకు పాడి రైతుల ఇళ్లకు వెళ్లి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చంద్రమౌళియం గ్రంథావిష్కరణ

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలోని ప్రముఖ పురావస్తు పరిశోధకులు జ్యోతి చంద్రమౌళి రచించిన చంద్రమౌళియం గ్రంధాన్ని స్థానిక ఎస్వీఎస్ కన్వెన్షన్ హాల్లోశనివారం ఆవిష్కరించారు. రచయిత చంద్ర మౌళి మాట్లాడుతూ ఈ గ్రంధాన్ని ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు.పురావస్తు పరిశోధన లో చంద్రమౌళి చేసిన సేవలు మరువలేనివని కార్య క్రమంలో పాల్గొన్న పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మద్రాసు తెలుగు విశ్వవిద్యాలయం డైరెక్టర్ విస్తాలి శంకర్రావు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కులు అందజేసిన నామన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన కర్లపాలెం గ్రామానికి చెందిన బాలిగా హరీష్, యాజలి గ్రామానికి చెందిన మరకా రాజు, కుటుంబ సభ్యులకి ప్రమాద భీమా పథకం క్రింద ఈ నెల 24వ తారీకున వారి అకౌంట్లో రూ.5 లక్షల చొప్పున ఇద్దరికీ రూ.10 లక్షలు జమ చేయ చేసారని బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వ యకర్త నామన వెంకట శివన్నారాయణ తెలిపారు. ఈ సం దర్భం గా వారి కుటుంబ సభ్యులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి, నామన వెంకట శివన్నారా యణకి, క్రియా వాలంటీర్ యాజలి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఇక్కుర్తి చక్రపాణికి ధన్యవా దాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టలవాని పాలెం మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా), బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవల ప్మెంట్ సభ్యురాలు జిదుగు విజయమాధురి, జమ్ముల పాలెం త్రిమెన్ కమిటీ సభ్యులు నంగనం సుబ్బరాజు, సత్యనారాయణ మాస్టారు, గంటా నాగమల్లేశ్వర రావు, సాయి మురళి, వేల్పూరి నాగరాజు, ఈమడ బత్తుని సుధాకర్, బెజ్జం బాబు, సుజిత్, కామిశెట్టి సాయి, చల్ల పల్లి ఏసోబు, షేక్ రఫీ, జహీర్, నామన శ్యామ్ కుమార్, కాటూరి రత్నకుమార్, గందూరి మోహన్, వీర మహిళలు ఊస మాధవి,జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా టీచర్స్ విభాగం అధ్యక్షునిగా కల్లూరి

విశాలాంధ్ర - పామూరు : వైసిపి ప్రకాశం జిల్లా టీచర్స్ విభాగం అధ్యక్షునిగా కల్లూరి రామిరెడ్డిని నియమిస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. పామూరు మండలానికి చెందిన కల్లూరు రామిరెడ్డి పామూరు పట్టణంలో వివేక ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను 40 సంవత్సరములుగా అందిస్తున్నారు. వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్కేజీ నుండి డిగ్రీ వరకు, డీఎడ్, బిఎడ్ విద్యాసంస్థలను నడుపుతూ మండలములో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న కల్లూరి రామిరెడ్డికి వైసిపి జిల్లా టీచర్స్ విభాగం అధ్యక్షులుగా నియమించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - కొమరోలు : మండలంలో 15.09.2025 నుండి 15.10.2025 వరకు జరుగుతున్న గాలికుంటు టీకాలలో భాగంగా జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బి రవి ఆకస్మిక తనిఖీ నిమిత్తం కొమరోలు మండలం ఇడమకల్లు గ్రామంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడి రైతులను గాలికుంటు వ్యాధి నివారణకు జరుగుతున్న టీకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి టీకాల ఆవశ్యకతను వివరించారు. పాడి రైతులకు వాటి పోషణపై సూచనలు, సలహాలు చేశారు. టీకాల కార్యక్రమం ఎలా జరుగుతుంది, సిబ్బంది పని తీరుపై పశు పోషకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజుపాలెం రైతు సేవా కేంద్రంలో డైరెక్టర్ డాక్టర్ ఆశాజ్యోతి పశు వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కేశఖండన కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్

విశాలాంధ్ర - కొమరోలు : పోరుమామిళ్ల రోడ్డులోని ఎంఎస్ మినీ ఫంక్షన్ హాల్‌లో దండు రంగయ్య శ్రీమతి ప్రమీల కుమార్తె ప్రియదర్శిని కేశఖండన కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు, టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, డైరెక్టర్ బిజ్జాల తిరుమల రెడ్డి, వీరంరెడ్డి కృష్ణ మోహన్ రెడ్డి గుర్రం దానియేలు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అలంకరణలో బగలాముఖి అమ్మవారు

విశాలాంధ్ర - పిట్లలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళముఖి అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవ కార్యక్రమాలలో ఆరవ రోజు శనివారం శ్రీఅమ్మవారికి మహాలక్ష్మి దేవిగా అలంకరణ జరిపి లక్ష్మీ పూజ,లక్ష్మీ హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రదోషకాలంలో మహాలక్ష్మి హోమము చండీ హోమము జరిపి భక్తులందరి చేత ధూప సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారని చెరుకుపల్లికి చెందిన కూచిపూడి నృత్య కళాకారిణి శ్రీ భావన ఆధ్వర్యంలో 9 మంది చిరంజీవులు కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగిందని ఆలయ ఈవో జి.నరసింహమూర్తి శనివారం తెలిపారు.

లలితా త్రిపుర సుందరి అలంకరణలో దుర్గమ్మ

విశాలాంధ్ర - యద్దనపూడి : దసరా శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. ఆరు రోజుల నుంచి దసరా నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయాలకు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయమును విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి సుబ్బా రావు, సాంబయ్య, శంకర్ శివయ్య వీరాస్వామి, ఆలయ, ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

వెదురు సాగు అవగాహన సదస్సుకు తరలివెళ్లిన అర్ధవీడు వెలుగు సిబ్బంది

విశాలాంధ్ర - అర్ధవీడు : వెదురు సాగు వలన అధిక అధిక దిగుబడి, లాభాలు పొందేందుకు ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ డైరెక్టర్ అవగాహన సదస్సుకు అర్ధవీడు నుండి డ్వాక్రా సంఘం సిబ్బంది , రైతులు తరలివెళ్ళారు. శనివారం గిద్దలూరు విశ్వా కళ్యాణ మండపం నందు ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ ఆధ్వర్యంలో వెదురు సాగుచేసే రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి అర్ధవీడు మండలం నుండి ఏపిఎం రమేష్, సీసీలు శారద, గురువయ్య ,రంగయ్య, వివోఏలు, రైతులు తదితరులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏపిఎం రమేష్ మాట్లాడుతూ వెదురు సాగు అనేది నాలుగు సంవత్సరముల నుండి 45 సంవత్సరాల వరకు వస్తుందని దీంతో అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. కుటుంబ ఆదాయం పెంచుకోవటంతో పాటు జీవనోపాధి మెరుగు పడుతుందని అన్నారు. ప్రతి గ్రామంలోని డ్వాక్రా సంఘ సభ్యులు రైతుల చేత వెదురు సాగు చేయించాలని అన్నారు. దీంతో వారికి ప్రతి సంవత్సరం ఆదాయంతో పాటు జీవనోపాధి పెరుగు మెరుగుపడటమే కాకుండా అధిక ఆదాయాన్ని పొందుతారని అన్నారు. 37 సెంట్లకు గాను 60 వెదురు మొక్కలు అందజేస్తారని వాటి ద్వారా నాలుగు సంవత్సరాల తర్వాత రూ 30 వేల నుండి లక్ష రూపాయలు వరకు ఆదాయం పొందవచ్చునని అన్నారు.

ఉత్సాహంగా నవదిన వేడుకలు

విశాలాంధ్ర - ఒంగోలు : తిరుసమాను సెయింట్ థెరిస్సా చర్చి నవదిన వేడుకలు ఉత్సాహవంతమైన వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఆరవ రోజులో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవరెండ్ ఫాదర్ కానీ స్టానిస్లాస్ దేవుని వాక్యము వ్యర్థముగా పడుకోక అనే అంశంపై భక్తులకు వివరించి బైబిల్‌లోని వాక్యాలను అర్థం చేసుకొని మంచి జీవనం జీవించాలని కోరారు కార్యక్రమంలో చర్చి ఫాదర్ డిఎస్ పాల్ అసిస్టెంట్ ఫాదర్ హృదయ రాజు నగరంలోని పలు ప్రాంతాల సంఘ పెద్దలు బైరం రమేష్, బైరం సురేష్ ఆధ్వర్యంలో పునీత చిన్నతెరేసమ్మవారిని కొనియాడారు. అనంతరం దివ్య బల్లి పూజ సమర్పించి భక్తులకు మిఠాయిలు పంచిపెట్టారు.

మోక్షగుండంలో విజ్ఞాన యాత్ర

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని మోక్షగుండం గ్రామంలో శనివారం ఆత్మ వారి సౌజన్యంతో జిల్లా పట్టు పరిశ్రమ శాఖాధికారి డాక్టర్ సుజయ్ కుమార్ మల్బరీ పంట పండించు రైతులతో ఒక రోజు విజ్ఞాన యాత్ర కార్యక్రమన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి రేరింగ్ షెడ్స్, మల్బరీ తోటలను రైతులు చూపించారు. ఈ సందర్భంగా మల్బరీ పంటలోని బైవోల్టిన్ పట్టు పురుగుల పెంపకం, రెరింగ్ షెడ్‌లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సీఎస్ఆర్‌టిఐ మైసూర్ శాస్త్రవేత్తలు దీపక్ చౌదరి, జాయిషీ రాణి రైతులకు తగు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ వాణి, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ స్థలాల అన్యాక్రాంతంపై కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ ఫిర్యాదు

విశాలాంధ్ర - చిలకలూరిపేట : చిలకలూరిపేట పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రాంతంలో జిల్లా పరిషత్ సోషల్ వెల్ఫేర్ విభాగం ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలాలు అన్యాక్రాంతమైన నేపథ్యం లో, ఈ రోజు జరిగిన ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ సమావేశంలో ఈ సమస్య చర్చకు వచ్చింది. ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ ఈ సమస్యను సమావేశంలో ప్రస్తావించారు. అనంతరం, అడపా మోహన్ మాదిగ పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాను వ్యక్తిగతంగా కలిసి అర్జీని సమర్పించారు. అర్జీని పరిశీలించిన కలెక్టర్ కృతికా శుక్లా తక్షణమే ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.కలెక్టర్ వెంటనే చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ కి ఎండార్స్ ఇచ్చి, సమస్య పరిష్కారంపై ఫోన్ ద్వారా కూడా చర్చ జరిపారు. అనంతరం, కలెక్టర్ ఇచ్చిన ఎండార్స్ కాపీలను చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ కి అందజేసినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ తెలిపారు.ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ, స్థానికంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజల భూసంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు.

ఘనంగా ఏఎల్ బీఈడీ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏల్ బీఈడీ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు శనివారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. కళాశాలలో బీఈడీ, ఎంఈడీ విద్యనభ్యసించిన చాలామంది పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున వేడుకలకు హాజరై ఆప్యాయత అనురాగాలను పంచుకున్నారు. కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంటు సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్లాటినం జూబ్లీ పైలాన్ ను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాదాసు ఎస్తేరు సునీల తదితర అధ్యాపక బృందం వేడుకల కమిటీ సభ్యులు కేంద్రమంత్రి పెమ్మసాని కి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కళాశాల పూర్వ విద్యార్థి, విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య, మాజీ కేంద్ర మంత్రి జె డి శీలం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య కె.రత్నశీలమని, ఏఈఎల్‌సి అడ్మినిస్ట్రేటర్ జస్టిస్ జోసఫ్ పి.ఎస్, సెక్రెటరీ టు కంట్రోలర్ ఏఎల్‌సి చర్చి ఎన్ జేసురత్న కుమార్, సెంట్రల్ గుంటూరు సీనాడ్ బిషప్ మోహన్, డాక్టర్ జి.పాల్ రత్నాకర్ , ఏసీ కళాశాల ప్రిన్సిపల్, లా కళాశాల ప్రిన్సిపల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులకు నిరంతర శిక్షణ ఎంతో అవసరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై వేల కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్నప్పటికీ ఉపాధ్యాయులలో దాగి ఉన్న బోధన పఠనకు మరింత సాధన చేకూర్చేందుకు శిక్షణలు నిర్వహించకపోవడం దురదృష్టకరమన్నారు. మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం మాట్లాడుతూ చర్చిల నిర్వహణలో సంస్కరణలు రావాలని, ఈ సంవత్సరములలోనే చర్చిలకు అనుబంధంగా ఉన్న విద్యాసంస్థలు మరింతగా విద్యాభివృద్ధిని సాధిస్తాయనీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలకు సంబంధించిన సావనీర్‌ను ఆవిష్కరించారు.

సొంత వనరుల ఆదాయం పై శిక్షణ

విశాలాంధ్ర - పొన్నలూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సొంత వనరుల రెవెన్యూపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎంపీడీవో డాక్టర్ పి సుజాత మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వనరులు ఏ విధంగా పెంచుకోవాలి, ఎలా వినియోగించుకోవాలని సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

హైదరాబాదు జూబ్లీహిల్స్‌లో చక్రా జ్యూలరీ షాప్ ప్రారంభం

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : మండలంలోని ఐనముక్కల గ్రామానికి చెం దిన వెన్న వరప్రసాద్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన చక్ర జ్యువెలర్స్‌ని శనివారం హైదరాబాద్లోని జూబ్లీహిల్స్‌లో చక్ర జ్యువెలరీ షాపును యర్రగొండపాలెం శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ వెంకట రమణారెడ్డి వెన్న పాండురంగారెడ్డి, దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు,

పల్లె పుష్కరిణి ద్వారా చెరువుగట్టును అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర - ముండ్లమూరు : పల్లె పుష్కరిణి ద్వారా గ్రామాల్లో గల చెరువుగట్టును అభివృద్ధి చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని శంకరాపురం, మారెళ్ళ, వేముల బండ, రమణారెడ్డి పాలెం గ్రామాలను శనివారం ఆయన సందర్శించారు. ముందుగా శంకరాపురం గ్రామపంచాయతీ నందు పల్లె పుష్కరిణి కింద గుర్తించిన చెరువు ఆయన ఆయన పరిశీలించారు. ఉపాధి హామీ కింద జరిగిన పనులను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. వేముల బండ ,రమణారెడ్డి పాలెం గ్రామంలో జరుగుతున్న మ్యాజిక్ డ్రై యిన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో గల చెరువు కట్టను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, రెండు వైపులా చెట్లు పెంపకం వంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. మారెళ్ళలో అవెన్యూ ప్లాంటేషన్ కింద 2000 మొక్కలు నాటడానికి గుర్తించిన రోడ్లను పరిశీలించారు. ప్రతి ఇంటి నుండి వచ్చే నీటిని మ్యాజిక్ డ్రయిన్లోకి వచ్చే విధంగా పైపులైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీకి 25 సోప్ పిట్స్ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్కే అబ్దుల్ రహీం, ఈసీ శివరామ కృష్ణ, టి ఏ లు భారతి, నాగార్జున, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర - పొన్నలూరు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే బాలకృష్ణ అనుచిత వ్యాఖ్య లు చేయడం హేయకరమని జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దుద్దు గుంట మల్లికార్జున రెడ్డి అన్నారు. మండల కేంద్ర మైన పొన్నలూరులో శనివారం వారు మాట్లాడుతూ అసెంబ్లీలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని, మెగాస్టార్ చిరంజీవిని అవమాన పరిచేలా మాట్లాడటం ఆయన విజ్ఞతను తెలియజేస్తుందన్నారు. బాలకృష్ణ సందర్భం లేకుండా అధికార మదంతో మాట్లాడుతున్నారని, కూటమి నేతలు అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా నిత్యం జగన్ పై ఏడుపుతో కాలం వెల్లదీస్తున్నా రన్నారు. వెంటనే బాలకృష్ణ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

- ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ సంస్థలను ధారాదత్తం చేయడం మానుకోవాలి
- కార్మిక వ్యతిరేక విధానాలను ప్రభుత్వం తక్షణమే మానుకోవాలి
- ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - చీరాల : ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కలసి పోరాడుదామని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. శనివారం చీరాల సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం తీర్మానించిన ప్రజా వ్యతిరేక తీర్మానాలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ పౌరులు తమ హక్కులను కాపాడుకోవ డానికి ముందుకు రావాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను పార్లమెంట్‌లో బలముందని కేంద్ర ప్రభుత్వం నిరుగారుస్తుం దన్నారు. రోజుకు 8గంటల పని సమయాన్ని కార్మికులు పోరాడి సాధించుకున్నారని నేడు అసెంబ్లీలో బలముందని 13గంటలు పెంచడం సరికాదని కార్మికులను వ్యతిరేకించిన ఏ ప్రభుత్వం నిలబడలేదన్నారు. పేదలకు నాణ్యమైన విద్య వైద్యం ఉచితంగా అందించాల్సిన ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు వైద్య కళాశాలలను అప్పజెప్పి పేదలకు అందని ద్రాక్షలా చేస్తున్నారన్నారు. మహిళలకు రాత్రి సమయాలలో పని చెయ్యడానికి యాజమాన్యానికి హక్కులు కల్పించడం అంటే స్త్రీ స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం వెనక్కు తీసు కోవాలని లేదంటే ప్రజాగ్రహానికి గురి కాకతప్ప దన్నారు. దేశంలో, రాష్ట్రంలో పెరిగిపోతున్న నిరుద్యోగితను కంట్రోల్ చేయాల్సిన ప్రభుత్వాలు ప్రయివేట్ వ్యక్తులకు ప్రభుత్వ సంస్థలను ధారా దత్తం చేస్తూ పేదలను మరింత పేదలుగా చేస్తు న్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని లేదంటే ఉద్యమాన్ని రూపొందించి ప్రభుత్వాల మెడలు వంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు గొనబోయిన బ్రహ్మయ్య, సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు, అల్ ఇండియా బివిస్పీ నాయకులు కాటిమార్క్, రామేశ్వ రం కుమార్, నల్లబోతుల మోహన్ కుమార్ ధర్మ,శీలం వెంకటేశ్వర్లు,గోసాల ఆశీర్వాదం, చుండూరు వాసు, సీపీఎం నాయకులు నలతోటి బాబూరావు, సీపీఐ ఎంఎల్ నాయకులు వార్ది సుబ్బారావు, సీనియర్ సిటిజన్ కార్యదర్శి ఏ.రామారావు, దేవాంగ సమితి నాయకులు సీనియర్ సిటిజన్స్ నాయకులు అత్తలూరి రామారావు, దేవంగ సమితి నాయకులు బీరక పరమేష్, ఖాన్,ప్రసాద్, భూషణంబాబు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌లోని వ్యర్థాలను నిర్దిష్ట కాలపరిమితి లోపు తరలించాలి

- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల డంపింగ్ యార్డ్‌లోని వ్యర్థాలను నిర్దిష్ట కాలపరిమితి లోపు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శనివారం బాపట్ల జమ్ముల పాలెం రోడ్డులోని డంపింగ్ యార్డ్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.డంపింగ్ యార్డ్‌లోని యంత్రాల పనితీరును,డంపింగ్ యార్డ్‌లో ఉన్నటువంటి చెత్త రీసైక్లింగ్‌పై మున్సిపల్ కమిషనర్‌ను ఆయన ఆరా తీశారు.డంపింగ్ యార్డ్‌లోని చెత్తను రీసైక్లింగ్ చేసే పనిని గుంటూరులోని ఎంఎస్ తారుని అసోసియేషన్ వారు చేపట్టారని, వారు మార్చి 2025న అవార్డు పొందే నాటికి యార్డులో 46,264 మెట్రిక్ టన్నుల చెత్త ఉందని, అందులో ఇప్పటివరకు 40 వేల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేసినట్లు బాపట్ల కమిషనర్ కలెక్టర్ వివరించారు. 10,000 టన్నుల కంటే తక్కువ చెత్త ఉండే మున్సిపాలిటీలలో రీసైక్లింగ్ యంత్రాలు అమరిక కష్టతరమని,ఆ చెత్తను దగ్గరలో ఉన్నటువంటి మున్సిపాలిటీల డంపింగ్ యార్డ్‌లో డంపింగ్ చేసి అక్కడ రీసైక్లింగ్ చేసి తరలించాలని రాష్ట్ర మున్సిపల్,అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి తెలిపారని,రేపల్లె మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త బాపట్ల డంపింగ్ యార్డ్‌లో డంపింగ్ చేయడం జరుగుతుందని బాపట్ల మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. డంపింగ్ యార్డ్‌లోని చెత్తను యుద్ధ ప్రాతిపదికన ప్రాసెసింగ్ చేసి అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తారుని అసోసియేషన్ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాధ రెడ్డి, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

చీరాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు భరోసా

- సీఎం దృష్టికి ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య



విశాలాంధ్ర - చీరాల : చీరాల అభివృద్ధి కోసం అన్ని విధాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్యకు భరోసా ఇచ్చారు. శాసనసభ సమావేశాల అనంతరం అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్య ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభ్యున్నతికి సంబంధించిన పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం,కుందేరు ప్రక్షాళనకు నిధులు,చేనేత టెక్స్టైల్ పార్క్ స్థాపన, తీరప్రాంత పర్యాటక అభివృద్ధి వంటి ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలపై కూడా సీఎంతో చర్చించారు. ప్రతిస్పందించిన సీఎం చంద్రబాబు చీరాల అభివృద్ధి బాధ్యత మా మీద ఉందని, బీసీలు ఎక్కువగా నివసించే ప్రాంతం కావడంతో వారి అభ్యున్నతికి పెద్దపీట వేస్తామని, చేనేత టెక్స్టైల్ పార్క్‌ను త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. మొత్తం మీద చీరాలను అన్ని రం గాల్లో అభివృద్ధి పరచేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే కొండయ్యకు హామీ ఇచ్చారు.

రాష్ట్ర కృష్ణ బలిజ సంఘం ఉపాధ్యక్షుడిగా అన్నం గోవిందరాజులు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్ర కృష్ణ బలిజ సంఘం ఉపాధ్యక్షుడిగా గుళ్లపల్లికి చెందిన అన్నం గోవిందరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళగిరిలో కృష్ణ బలిజ సంఘం రాష్ట్ర కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మన ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఉపాధ్యక్షుడిగా స్థానం కల్పించడం పట్ల సంఘానికి చెందిన పెద్దలు అన్నం మదన మోహన్‌రావు, అన్నం వెంకటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, విన్న విజయ్, అన్నం నాగరాజు, అన్నం క్షీరసాగర్, బత్తుల శివ,అన్నం శ్రీనివాసరావు తదితరులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ప్రభుత్వం ద్వారా సంఘానికి కావలసిన మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని గోవిందరాజులు తెలిపారు.